క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌కు కట్టంగూర్ ఎంపీపీ రాజీనామా


ముత్తిలింగయ్య

కట్టంగూర్ : ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్యతోపాటు కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ చెన గోని సతీష్, నారెగూడెం ఎంపీటీసీ దుప్పెల్లి జ్యోతి సైదులు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దుర్భాషలాడడంతో మనస్తాపానికి గురై బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

'కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు సరైనవి కావు'

కేతేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినట్లయితే ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను తొలగిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించడం సరైంది కాదని టీపీసీసీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యాసుఫ్‌జానీ అన్నారు. సోమవారం ఆయన కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు.

నేడు మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ సమావేశం

మునుగోడు : చట్టసభల్లో బడుగు, బలహీన వర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేస్తూ మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మంగళవారం మునుగోడులో సమావేశం నిర్వహిస్తున్నట్లు పొలిటికల్ ఫ్రంట్ మునుగోడు నియోజకవర్గ చైర్మన్ మాలిగ యాదయ్య తెలిపారు. సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం మునుగోడులో ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రాఘవేంద్ర, వివిధ సంఘాల నాయకులు కూర్రేళ్ల వెంకట ఉదయకృష్ణ, బొల్లం సైదులు, పగిళ్ల సత్యం, ఏర్పుల నర్సింహ, అంజయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలలో భక్తులకు మెరుగైన వసతులు

నార్కట్‌పల్లి : శబరిమలకు వెళ్లే భక్తులకు కేరళ ప్రభుత్వం ఈ ఏడాది మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి పెందోట సోము సోమవారం తెలిపారు. శబరిమలలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని గతంలో కేరళ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సర్పంచ్‌కు పరామర్శ

నార్కట్‌పల్లి : మండలంలోని చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన సర్పంచ్ కొత్త నర్సింహ భార్య ఇందిరాబాయి చండీగఢ్ వద్ద గుండె పోటుతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. సోమవారం జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి చిన్న నారాయణపురం గ్రామానికి చేరుకుని ఇందిరాబాయి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు యాణాల అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు మల్గ బాలకృష్ణ, కర్నాటి ఉపేందర్, దుబ్బ మధు, మహేశ్వరం సతీష్, బద్దం రాంరెడ్డి, ప్రజ్ఞాపురం రామకృష్ణ, సోమనబోయిన నర్సింహ తదితరులు ఉన్నారు.

' ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయకపోవడం బాధాకరం'

నకిరేకల్ : తెలంగాణలో జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయకపోవడం బాధాకరమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య అన్నారు. నకిరేకల్‌లోని గౌడ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి, అధికార ప్రతినిధి నక్క రాంబానేష్, లింగాల యాదయ్య, గద్దపాటి వెంకటేశ్వర్లు, దోమ్మాటి సైదులు, సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, పసుపులేటి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల గెలుపు ఖాయం

చండూరు : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. సోమవారం చండూరులోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రామ శాఖ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ఉపాధ్యక్షులు మాదగోని వెంకటేశం, కురుపాటి సుదర్శన్, మండల మహిళా అధ్యక్షురాలు పెండ్యాల గీత, ప్రసాద్, కట్కూరి సత్తయ్య, చంద్రశేఖర్, వెంకన్న, శ్రీను, శ్యామ్‌సుందర్, హరినాథ్ రావు, భాస్కర్‌రెడ్డి, నర్సిరెడ్డి, లింగస్వామి, శంకర్, యాదయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన సిలివేరు యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మర్రిగూడ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ఆ గ్రామ ఎంపీటీసీ సిలివేరు విష్ణు ద్వారా సోమవారం అందజేశారు.

మునుగోడులో కానరాని ఎన్నికల సందడి

- నేటికీ ఎన్నికల ప్రచారం ప్రారంభించని అభ్యర్థులు
- అభ్యర్థిని ప్రకటించని బీజేపీ
- సీఎం బహిరంగ సభ మినహా నియోజకవర్గంలో మొదలుకాని ప్రచారం


మునుగోడు వ్యూ

మునుగోడు : జిల్లావ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల సందడి మొదలైంది. బరిలో నిలిచే అభ్యర్థులు హోరాహోరీగా ఎన్నికల ప్రచారం చేపడుతున్నారు. కానీ మునుగోడు నియోజకవర్గంలో మాత్రం ఆ సందడి నేటికీ మొదలు కాలేదు. ఎన్నికల తేదీ సరిగ్గా నెల రోజులు మాత్రమే మిగిలి ఉంది. అయినా ఇప్పటివరకు ఏ పార్టీ అభ్యర్థి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభించలేదు. కేవలం కార్యకర్తల సమావేశాలు, అంతర్గత సమావేశాలు నిర్వహించి అసమ్మతి నాయకులను బుజ్జగించే పనిలో పార్టీ అభ్యర్థులు నిమగ్నమయ్యారు.

ఐక్యం కాని కాంగ్రెస్ నాయకులు..

గతంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన రెండు రోజుల్లోనే మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్నారు. ఆయన పార్టీ మారిన అనంతరం జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన పాల్వాయి స్రవంతి, అదేవిధంగా ఉప ఎన్నికలో తనకు టికెట్ ఇవ్వాలని పట్టుబట్టిన చలమల్ల కృష్ణారెడ్డి, బీసీ కోటా నుంచి టికెట్ ఆశించిన పున్న కైలాస్ నేతలు ఎవరి అనుచరులతో వారు సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. అంతేతప్ప కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని ఎక్కడా చెప్పడం లేదు. దీంతో ఆ పార్టీ నాయకుల్లో ఐక్యత కొరవడింది. టికెట్ దక్కించుకున్న రాజగోపాల్ రెడ్డి 29వ తేదీన మొదటిసారి నియోజకవర్గంలో అడుగుపెట్టి చౌటుప్పల్ ఆంథోళ్ మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మునుగోడు క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి పాల్వాయి స్రవంతి, చలమల్ల కృష్ణా రెడ్డి, కైలాస్‌నేతతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఇతర నాయకులను ఆహ్వానించినా ఏ ఒక్కరూ హాజరు కాలేదు. గతంలో రాజగోపాల్‌రెడ్డితోపాటు బీజేపీలోకి వెళ్లిన నాయకులు, కొందరు కాంగ్రెస్ నాయకులు మాత్రమే హాజరయ్యారు.

సీఎం సభ అనంతరం బయటకురాని బీఆర్‌ఎస్ అభ్యర్థి

ఎన్నికల కోడ్ రాకముందే నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాల్లో విరామం లేకుండా పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు ప్రస్తుత ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి. ఎన్నికల కోడ్ అనంతరం మండల కేంద్రాల్లో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాల వారీగా కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం ఈ నెల 26న మునుగోడులో సీఎం కేసీఆర్ సీఎం సభ ఏర్పాటుకు జన సమీకరణలో నిమగ్నమాయ్యారు. ఆ తరువాత ఒక రోజు చండూరు మండలంలో కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ ఒక్క గ్రామంలో కూడా ఎన్నికల ప్రచారం చేపట్టలేదు.

ఖరారు కాని బీజేపీ అభ్యర్థి..

ఈ ఎన్నికల్లో ప్రధానంగా మూడు పార్టీల మధ్య హోరాహోరీ పోటీ ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. అందులో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పేర్లు ఇప్పటికే ఖరారు చేయగా బీజేపీ అభ్యర్థి పేరు నేటికీ ఖరారు చేయలేదు. గత ఉప ఎన్నికలో బీజేపీ నుంచి పోటీచేసి ఓడిపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి బీజేపీ నుంచి పోటీ చేస్తారని వారం రోజుల క్రితం వరకు ప్రతి ఒక్కరూ అనుకున్నారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీజేపీ నుంచి ఎవరిని బరిలో నిలపాలో అని ఆ పార్టీ నాయకత్వం ఆలోచనలో పడింది. ఇరు పార్టీల నుంచి అగ్రకులాల నేతలు పోటీ చేస్తుండడంతో బీసీవాదం అధికంగా ఉన్న మునుగోడులో బీసీ అభ్యర్థిని బరిలో దింపాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. రాజగోపాల్ రెడ్డి పార్టీ మారడంతో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి టికెట్ ఆశించి భంగపడిన పలువురు నేతలు సైతం తమకు బీజేపీ నుంచి అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలుస్తోంది.

రైతులు కాంగ్రెస్ పక్షాన నిలబడాలి


కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మొరిశెట్టి నాగేశ్వర్‌రావు


కనగల్ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కనగల్ : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం కనగల్ మండల పరిధిలోని జి యడవల్లి గ్రామానికి చెందిన రైతులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ జి.యడవల్లిలో పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాల పేరుతో చాలా మంది రైతుల భూములు లాక్కున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వారి భూములు తిరిగి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చొప్పరి ముత్తమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు కొరివి శంకర్, ఉప సర్పంచ్ పర్సనబోయిన రామకృష్ణ, గడ్డం యాదయ్య, కొరివి మల్లయ్య, కనగల్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పోలే విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మొరిశెట్టి నాగేశ్వర్‌రావు

నల్లగొండ టూటౌన్ : బీజేపీ నల్లగొండ పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు సోమవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోమటిరెడ్డి నల్లగొండ పట్టణంలోని వివేకానందనగర్ కాలనీలో నాగేశ్వర్‌రావు నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నరేంద్రమోదీ యువసేన జిల్లా అధ్యక్షుడిగా, గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా మొరిశెట్టి నాగేశ్వర్‌రావు పని చేశారు. ఎన్నికల ముందు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు కాంగ్రెస్‌లో చేరడంతో బీజేపీకి షాక్ తగిలిందనే చెప్పాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ కండువా కప్పుకున్న జావిద్ షరీఫ్

నల్లగొండ : పట్టణంలోని 5వ వార్డుకు చెందిన ఎస్ఆర్ఐ జావిద్ షరీఫ్ సోమవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమద్, మహమ్మద్ ఇంతియాజ్ అలీ, పర్వేజ్, హైమద్, ఎండీ జాబీర్ షరీఫ్, ఇంతియాజ్ ఖాన్, బషీర్, ముజీబ్, నల్లగొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన కన్నారావు

పట్టణంలోని 41 వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కన్నారావు, చిరంశెట్టి రమేష్, అడ్వకేట్ తడకమల్ల కిశోర్‌కుమార్ సోమవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న చిలుకూరి లక్ష్మీనర్సయ్య

నకిరేకల్ : చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చిలుకూరి లక్ష్మీనర్సయ్య, సంఘం నాయకులు గంజి యల్లయ్య, వనం నరేందర్, చిలుకూరి సుధాకర్, ముశం శ్రీనివాస్, రావిరాల దయాకర్ తోపాటు పలువురు పద్మశాలీలు నకిరేకల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి వీరేశం కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

క్రైస్తవుల ఓట్లు కాంగ్రెస్‌కే


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రేఖల భద్రాద్రి

నల్లగొండ : క్రైస్తవులు తమ ఓట్లు కాంగ్రెస్ పార్టీకే వేస్తారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని బీటీఎస్‌లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌లో క్రైస్తవుల పట్ల పక్షపాత ధోరణి ఉందని పేర్కొన్నారు. అందుకే తాను బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, డేవిడ్ తదితరులు ఉన్నారు.

మద్యం స్వాధీనం

నల్లగొండ క్రైం : బెల్టు షాపులపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించి రూ.30 వేల విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శంభుప్రసాద్, ఏఈఎస్ కిషన్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మనబోలు గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న నర్సింహ, సంతోష్, కాటమయ్య, జానీ గౌడ్‌ల నివాసాల్లో సోదాలు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తనిఖీల్లో సీఐ రాకేష్, ఎస్ఐ రాఘవేంద్ర, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైన్స్‌షాపులో తనిఖీలు

మర్రిగూడ : నాంపల్లి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ సిబ్బంది సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని మూడు వైన్స్‌లలో ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు క్రయవిక్రయాలు జరపాలని వైన్స్ షాపుల యాజమాన్యానికి సూచించారు.

తక్కువ వడ్డీకి గృహ రుణాలు

నల్లగొండ టౌన్ : ప్రజలకు అత్యంత తక్కువ వడ్డీకి గృహ రుణాలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తోందని బ్యాంకు మహబూబ్‌నగర్ రీజినల్ హెడ్ ఆర్.సత్యనారాయణ అన్నారు. సోమవారం ప్రకాశం బజార్‌లోని నూతన భవనంలోకి మార్చిన బ్యాంకు రిటైల్ లోన్ పాయింట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాతాదారులకు గృహ , వ్యక్తిగత, వాహన , ఉన్నత విద్యా రుణాలను తక్కువ వడ్డీకి అందిస్తున్నామని తెలిపారు. చీఫ్ మేనేజర్ టి.శ్రీనివాస్, సిబ్బంది, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

ఎస్‌పీఆర్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన రామానుజన్ ఒలింపియాడ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపారని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్య గౌడ్ సోమవారం తెలిపారు. 10 తరగతి విద్యార్థులు సీహెచ్.రామ్‌సాయి, శ్రీజ, తొమ్మిదో తరగతి విద్యార్థులు జి.ఖ్యాతీ, పి.రమ్య శ్రీ, ఎనిమిదో తరగతి విద్యార్థులు ఎస్.కార్తిక్, ఎస్.లినిత్, చంద్ర, ఏడో తరగతి విద్యార్థులు టి. చైతన్య దీప్తి, టి.అక్షయ్‌కుమార్, ఆరో తరగతి విద్యార్థులు రుషీ హసన్, రిషిత, ఐదో తరగతి విద్యార్థులు హర్షిత్, నబీహా నాజ్, నాలుగో తరగతి విద్యార్థులు ఎస్.శిహన్, కుశాల్, వర్షిక, మూడో తరగతి విద్యార్థులు మహెజబీన్, డి.శ్రీజలు ఫైనల్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుందరిశివరామకృష్ణలు అభినందించారు.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించాలి

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


నల్లగొండ టూటౌన్ : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తుంటే, పథకాలు వద్దంటున్న కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని 11, 48, 38వ వార్డుల్లో కంచర్ల భూపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజన, బీసీ, మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేన్నారు. 20 ఏళ్ల పాలించినవారు ప్రజలను మభ్యపెట్టారే తప్ప, మెడికల్ కాలేజీ, ఐటీ హబ్ తేవాలనే ఆలోచన చేయలేదన్నారు. పానగల్ బైపాస్ రోడ్‌లో, మర్రిగూడ బైపాస్‌లో రెండు ఫ్లై ఓవర్ బ్రిడ్జీలను నిర్మించానని తెలిపారు. నల్లగొండ పట్టణాన్ని మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ యామ కవిత దయాకర్, కంకణాల వెంకట్‌రెడ్డి, దండెంపల్లి సత్తయ్య, కొండూరు సత్యానారాయణ, ఆవుల రాములు, కంచనపల్లి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని గెలిపించాలి

కనగల్ : నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కటికం సత్తయ్యగౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని చినమాదారం, జంగమయ్యగూడెం, బాలసాయిగూడెం, చెట్లచెన్నారం, శేరి లింగోటం, చర్లగౌరారం, ఇస్లాం నగర్ గ్రామాల్లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల హయంలో వెనుకబడిన నల్లగొండను కేవలం నాలుగేళ్లలోనే సీఎం సహకారంతో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీం పాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి


కరపత్రాలను అందజేస్తున్న కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంటింటికి బీజేపీ–గడప గడపకు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కోమటిరెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి ఇద్దరు, ఇద్దరేనని, ఎవరిని నమ్మి పోసకుండా బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, చింతా ముత్యాల్‌రావు, మంగినపల్లి కిషన్‌రావు, కొండ భవానీ ప్రసాద్, పగిడి ప్రసాద్, ఈశ్వర్, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గడప గడపకూ ప్రచారం

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ సోమవారం గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గోదోరిగూడెం, ఎల్లమ్మగూడెం, పజ్జూరు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుకున్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వినయ్‌కుమార్, వంగూరి రవి, ధర్నెబోయిన గంగాధర్, మైనం మల్లయ్య, ప్రవీణ్, లింగప్రసాద్, గాలి శ్రీనివాస్, నాగరాజు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నకిరేకల్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


సమ్మేళనంలో పాల్గొన్న కట్టంగూర్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

నకిరేకల్ : నోముల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1982–83 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి గురువులు ముస్కు కృష్ణారెడ్డి, కందగట్ల వెంకటయ్య, చిక్కు చంద్రమౌళి, దొంత సుగుణ, కె.పుల్లారెడ్డి, నారాయణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యోగిబాబు, లోకానందం, వీర్లపాటి శ్రీనివాస్‌లు, సంపత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నర్సిరెడ్డి, గీతా, అరుణ, పద్మ, సైదులు, లతీఫ్ తదితరుల పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1980–81 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు అంజిరెడ్డి, దశరథరెడ్డి, వీరయ్య, లక్ష్మారెడ్డి, సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. 42 సంవత్సరాల కలుసుకున్న పూర్వవిద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొన్నె శంకర్‌గౌడ్, బెల్లి నర్సింహ, మధుసూదన్‌రెడ్డి, శిశుపాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, వెంకటేశం, మారయ్య, అబ్దుల్లా, ఫతా, వెంకటేశ్వర్లు, సుదర్శన్, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీందర్, భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

ఆసరా పింఛన్ల కోసం పడిగాపులు

మర్రిగూడ : ఆసరా పింఛన్లు సకాలంలో అందక మండలంలోని లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 27 నుంచి నవంబర్ 2వరకు ఆసరా పింఛన్లు పంపిణీ చేస్తామని డీఆర్‌డీఏ అధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమవారం వరకు నాలుగు రోజులు గడవడంతో లబ్ధిదారులు నిత్యం పోస్టాఫీసుల చుట్టూ తిరుగుతూ వెనుదిరుగుతున్నారు. మర్రిగూడ మండల వ్యాప్తంగా వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, చేనేత, కల్లుగీత, ఒంటరి మహిళలు 5,585 మంది ఆసరా లబ్ధిదారులుగా ఉన్నారు. తమకు వెంటనే పింఛన్లు పంపిణీ చేసి ఆదుకోవాలని లబ్ధిదారులు అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక పోస్టాఫీసు సిబ్బందిని వివరణ కోరగా ఎన్నికల నేపథ్యంలో ఆలస్యం జరిగిందని, మంగళవారం నుంచి లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తామని తెలిపారు.

కేసీఆర్ సహకారంతో నకిరేకల్ అభివృద్ధి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


కేతేపల్లి : గుడివాడలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : సీఎం కేసీఆర్ సహకారంతో గత ఐదేళ్లలో నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలంలోని గుడివాడ, కాసనగోడు, బొప్పారం గ్రామాల్లో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్‌తో కలిసి సోమవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అభివృద్ధి చేస్తున్న తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని చిరుమర్తి కోరారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిమట వెంకన్న, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు కట్ట శ్రవణ్, చల్ల పూలమ్మ కృష్ణారెడ్డి, కక్ర ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ మండలంలో..

నకిరేకల్ : మండలంలోని వల్లభాపురం, నడిగూడెం , ఓగోడు గ్రామాల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి, నగేష్, చింతల సోమన్న సింగిల్ విండో చైర్మన్ పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మాద నాగరాజు, అబ్బగోని విజయలక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని పామనగుండ్ల గ్రామంలో జెడ్పీటీసీ తరాల బలరాములు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఉప సర్పంచ్ చెరుకు నర్సింహ, గుండాల శ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్ కట్ట జానకిరెడ్డి, కసుకుల జాన్‌రెడ్డి, గోపగోని హరిబాబు, గుజ్జుల రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సైదులు, ఆచారి, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా శ్రీధర్


మారుపాక శ్రీధర్

శాలిగౌరారం : కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన మారుపాక శ్రీధర్ నియమితులయ్యారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి సోమవారం శ్రీధర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

రామాంజపురం గ్రామశాఖ అధ్యక్షుడిగా నగేశ్

శాలిగౌరారం మండలంలోని రామాంజపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా బత్తిని నగేశ్ ఎన్నికయ్యారు. సోమవారం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు కందాళ సమరంరెడ్డి ఆధ్వర్యంలో నగేశ్‌ను కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండంపల్లి రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి'

నల్లగొండ టౌన్ : భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని దళిత్ సమ్మిట్ రాష్ట్ర నాయకులు నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున, బొల్లగారి నర్సింహ, ఊరుపక్క వెంకటయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అల్లి సుభాష్‌యాదవ్, పందులు సైదులు,, లొడంగి శ్రవన్‌కుమార్, గాదె నర్సింహ, బొల్లు రవీందర్, నర్సిరెడ్డి, నలపరాజు సైదులు, భూతం అరుణకుమారి, గోలి నర్సింహ పాల్గొన్నారు.

డీపీఓకు ఫిర్యాదు


మర్రిగూడ : మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులు నాసిరకంగా చేశారని, సంబంధిత కాంట్రాక్టర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ పిట్టల శ్రీనివాస్ సోమవారం జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. సిమెంట్‌ను తక్కువ, డస్ట్‌ను అధికంగా వేయడంతోపాటు నాసిరకం మెటీరియల్‌తో సీసీ రోడ్డు నిర్మించారని పేర్కొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం


నూతన కమిటీ సభ్యులు

చండూరు : చండూరు పట్టణ పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు సోమవారం మాజీ అధ్యక్షులు రాపోలు నారాయణ సమక్షంలో మార్కెండేయ ఆలయ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా గుర్రం భిక్షమయ్య, ఉపాధ్యక్షులుగా జూలూరు ఆంజనేయులు, పున్న ధర్మేందర్, గంజి యాదగిరి ప్రధాన కార్యదర్శిగా గంజి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా కర్నాటి మార్కెండేయ, చెరిపల్లి అంజయ్య, ప్రచార కార్యదర్శిగా చిట్టిప్రోలు వెంకటేశం, కోశాధికారిగా చిలుకూరు రామ్మూర్తి, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, చండూరు మున్సిపల్ కోఆప్షన్ మెంబర్, ఉభయ ఆలయాల చైర్మన్ రావిరాల నగేష్, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, చిలుకూరి రాధికశ్రీనివాసులు, మాస్టర్ వీవర్స్ అధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు, డీసీసీబీ మెంబర్ జూలూరు శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి మాతృవియోగం


వెంకటనర్సమ్మ (ఫైల్)

శాలిగౌరారం : మండలంలోని అడ్లూరులో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కట్ట వెంకట్‌రెడ్డి మాతృమూర్తి కట్ట వెంకటనర్సమ్మ(90) సోమవారం మృతిచెందారు. ఆమె మృతదేహానికి బీఆర్‌ఎస్ శాలిగౌరారం, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు అయితగోని వెంకన్న, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, మార్కెట్‌కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, సింగిల్ విండో చైర్మన్ తాళ్లూరి మురళి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హరీష్‌రెడ్డి, చాడ సురేశ్‌రెడ్డి నివాళులర్పించారు.